RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 మంగళవారం 24 సెప్టెంబర్ 2024

Digital Edition

# 25 విల్లాలు, 19 భవనాలు నేలమట్టం

మన సాక్షి గొంతుక డెస్క్



హైదరాబాద్ సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్లో హైడ్రా చేపట్టిన చర్యలు చరిత్రలో ఇదే బిగ్ ఆపరేషన్.17 గంటలపాటు నాన్ స్టాప్ కూల్చివేత పనులు చేపట్టారు. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 25 విల్లాలు, 19 భవనాలు, అలాగే ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆస్పత్రిని నేలమట్టం చేశారు. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.కూకట్పల్లి శాంతినగర్లోని నల్లచెరువు 27 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు ఎఫ్ఎల్, బఫర్ జోన్లోని దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో కొందరు వ్యక్తులు షెడ్లు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కేటరింగ్ కోసం కిచెన్లు ఏర్పాటు చేశారు. ఇతరత్రా వ్యాపారాలూ సాగుతున్నాయి. వాటిలో పనిచేసే కార్మికులు ఉండేందుకు తాత్కాలిక నివాసాలు నిర్మించారు. ఫిర్యాదుల నేపథ్యంలో పలుమార్లు చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు.. నిర్మాణాలు ఎన్టీఎల్, బఫర్ జోన్లో ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు. సర్వే నంబర్లు 66, 67, 68, 69లో ఉన్న 16 వాణిజ్య షెడ్లు, ప్రహరీలను నేలమట్టం చేశారు

# 50 లక్షలు చెక్కును అందించిన మహేష్ బాబు

మన సాక్షి గొంతుక డెస్క్





వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్కు మహేష్ దంపతులు ప్రకటించిన రూ.50 లక్షలు చెక్కును వారు సీఎం రేవంత్ రెడ్డికి చెక్కు అందించారు. జూబ్లీ హిల్స్ లోని సిఎం నివాసానికి మహేష్ బాబు,భార్య నమ్రత తో కలసి వెళ్లారు.. ఈ సందర్భగా రూ.50 లక్షల చెక్కుతో పాటు ఎఎంబీ సినిమాస్ తరఫున కూడా మహేష్ మరో రూ.10 లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా రేవంత్ వారిని అభినందించారు.సూపర్ స్టార్ మహేష్ బాబు నమ్రత శిరోద్కర్ దంపతులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా మహేష్ బాబు దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి భారీగా రూ.50 లక్షల విరాళం అందజేశారు. తెలంగాణలో ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదల వల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అపార నష్టం వాటిల్లింది.. పంటలు నీటమునిగాయి.. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీంతో పునరావాస కార్యక్రమాలకు ప్రభుత్వం విస్తృ కృషిచేసింది.. అంతేకాకుండా విపత్తు నుంచి బయటపడేందుకు సాయం అందించాలని కోరింది.. అయితే.. విపత్తు సమయంలో పునరావాస కార్యక్రమాలకు, సహాయం అందించేందుకు పలువురు ప్రముఖులు, టాలీవుడ్ హీరోలు ముందుకొచ్చారు. వరద సహాయాన్ని అందించేందుకు మహేష్ బాబు సైతం స్పందించి ముందుకు వచ్చారు. వరదల సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎం సహాయ నిధికి చెరొక 50 లక్షల చొప్పున సాయాన్ని ప్రకటించారు

# అధికారులు రెచ్చిపోవద్దు

మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రవు

మన సాక్షి గొంతుక డెస్క్




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదని, అధికారులు రెచ్చిపోవద్దని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రవు హెచ్చరించారు..తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో గత ప్రభుత్వంలో అధికారులు రెచ్చిపోయారని,ప్రభుత్వం మారిన వెంటనే వారందరనీ సస్పెండ్ అవుతున్నారని ప్రస్తావించారు. అధికారంలో ఉన్నామని రెచ్చిపోతే అక్కడి అధికారులకు పట్టిన గతే మీకూ పడుతుందన్నారు. తమపై దాడులు చేసిన వారిపై ఇప్పటికీ ఎఫ్ఎమ్లు నమోదు చేయలేదు" అని గుర్తు చేశారు.రాష్ట్రంలో నీళ్ల లేక పంటలు ఎండుతున్నాయని, అది ప్రకృతి తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరవని హరీశ్రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పక్కనే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్నా రైతులకు పూర్తిగా సాగునీరు అందకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా లో దు లేక పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. జి నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నా ఆ జిల్లాకు దుస్థితి రావడం దురదృష్టకరమని తెలిపారు. జిల్లాకు వచ్చే సాగర్ కాలువ కు గండి పడి 22 రోజులు గడిచినా ఇప్పటి వరకు ఆ గండిని సరిగా పూడ్చకపోవడం ఏంటని ప్రశ్నించారు. పక్కా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆరోపించారు.

# సర్వ దోషాల నివారణకు శాంతి హోమం

మన సాక్షి గొంతుక డెస్క్



తిరుమల %-% లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది. శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారుశాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.పూర్ణాహుతి అనంతరం కుంభ ప్రోక్షణ నిర్వహించి విశేష నైవేద్యం కూడా సమర్పించినట్లు చెప్పారు. ఇక నుంచి లడ్డూ ప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించవచ్చని తెలిపారు.

# శ్రీలంక 9వ అధ్యక్షుడిగా దిసనాయకే బాధ్యతలు



మన సాక్షి గొంతుక డెస్క్

దీంతో శ్రీలంక 9వ అధ్యక్షుడిగా దిసనాయకే బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్పీపీ)కి చెందిన దిసనాయకే తన సమీప ప్రత్యర్థి సమగి జన బలవేగయ (ఎస్ జేబీ)కి అభ్యర్థి సాజిత్ ప్రేమదాసపై గెలుపొందారు. దిసనాయకే ప్రమాణ స్వీకారానికి ముందు శ్రీలంక ప్రధాన మంత్రి దినేష్ గుణవర్ధన తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.1968 నవంబర్ 24న శ్రీలంకలోని ఉత్తర మధ్య ప్రావిన్స్ అనురాధపుర జిల్లాలోని తంబుతేగామా గ్రామంలో జన్మించిన దిసనాయకే.. కొలంబోలోని కెలానియా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1987లో జనతా విముక్తి పెరమున(జేవీపీ)లో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. అంతకుముందు విద్యార్థి సంఘాల్లోనూ క్రియాశీలకంగా పని చేశారు. ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసిన ఆయన రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో పార్టీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో ఎన్పీపీ తరఫున అధ్యక్ష రేసులో నిలిచారు. అప్పుడు కేవలం 3శాతం ఓట్లు మాత్రమే సాధించారు. తాజాగా 2024లోనూ అధ్యక్షుడిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే 2019లో జేవీపీ పేరు ఎన్పీపీగా మార్చారు.

# ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం

మన సాక్షి గొంతుక డెస్క్



జమ్ముకశ్మీర్లోని శ్రీనగర్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు.

మోదీకి తన మన్ కీ బాత్ గురించి మాత్రమే మాట్లాడతారు. కానీ, ఉద్యోగాలు కల్పించడం, పెరుగుతున్న ధరలను నియంత్రించడం వంటి కామ్ కీ బాత్ గురించి మాట్లాడరని విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రభావం పెరుగుతండటంతో ప్రధాని మోదీ ప్రవర్తనలో మార్పు వచ్చిందని అన్నారు. భారత కూటమి, కాంగ్రెస్లు మోదీ సైకాలజీని మార్చేశాయని అన్నారు.'ఈ రోజుల్లో ప్రధాని మోదీ ముఖం మారిపోయింది, ఆయన మూడ్ మారిపోయింది. దీనికి కారణం భారత కూటమి, కాంగ్రెస్ పార్టీ, ఈ దేశ ప్రజలే. ప్రధాని, బీజేపీ విభజన రాజకీయాలు వ్యాప్తి చేస్తున్నారు. గత 10 ఏళ్లలో మోదీ, బీజేపీ ఎక్కడికి వెళ్లినా విద్వేషాన్ని వ్యాపింపజేశారు. అన్నదమ్ములు ఒకరితో ఒకరు పోట్లాడుకునేలా చేశారు, మతాల మధ్య చిచ్చులు పెట్టారు.విద్యావంతులకు ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైంది.దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతోంది. ఇది నరేంద్ర మోదీ యువతకు ఇచ్చిన బహుమతి' అంటూ సెటైర్లు వేశారు. జమ్మూ కాశ్మీర్ను రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని రాహుల్ గాంధీ మండిపడ్డారు

# కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ అజీజ్ భాష ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ సయ్యద్ అజిత్ పాషా పిలుపునిచ్చారుసిపిఐ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని ఓ కు హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారితో కలిసి హాజరయ్యారుజిల్లా కార్యవర్గ సభ్యుడు పామిడి శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు అజయ్ పాషాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో



ఆర్థిక అసమానతలు పెరిగాయని కార్పొరేట్లకు పెద్దపీట వేసి నిరుపేదలను నట్టేట్ల ముంచుకున్నాడని వారు విమర్శించారుదేశంలో దోపిడి అవినీతి పెట్రేగిపోతున్నదని పేదలను దోచి గద్దలకు పెడుతున్న నరేంద్ర మోడీ విధానాలను ప్రజా పోరాటాల ద్వారా తిప్పి కొట్టకపోతే దేశ భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని వారు అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పానుగంటి పర్వతాలు పుస్తకాల నర్సింగ్ రావు ఎం యాదిరెడ్డి పై మీద కావలి నరసింహ ఓ యాదయ్య కే రామస్వామి టి రామకృష్ణ పబ్బతి లక్ష్మణ్ ప్రభు లింగం ఎం శ్రీను బుద్ధుల జంగయ్య బాతరాజు నరసింహ ఆర్ యాదగిరి నీలమ్మ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి వనంపల్లి జైపాల్ రెడ్డి దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సర్వీసు నిబంధనలు రూపొందించి పదోన్నతుల కేలండర్ అమలు చేయిస్తాం

**మన సాక్షి గొంతుక న్యూస్‌గండీడ్ సెప్టెంబర్ 23**



తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులకు సర్వీసు నిబంధనలు రూపొందించడానికి నిపుణులచే కార్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని సర్వీస్ రూల్స్ రూపొందించడంతో పాటుప్రతి వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతుల కార్యక్రమాన్ని పూర్తి చేసి విద్యా సంవత్సరానికి ఆటంకం లేకుండా సజావుగా పాఠశాలలు నడవడానికి రేవంత్ రెడ్డి. ఆధ్వర్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈరోజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచందర్ రాథోడ్ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పట్టించుకోలేదని, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని



విమర్శించారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే పాఠశాల విద్యావ్యవస్థ అభివృద్ధికి బదిలీలు, పదోన్నతులు, ఉచిత విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు చేపట్టి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.అనంతరం మహమ్మదాబాద్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఎన్నికలు నిర్వహించారు. మహమ్మదాబాద్ మండలం మరియు గండీడ్ మండల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మహమ్మదాబాద్ అధ్యక్షులుగా జయసూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గా అన్నపూర్ణ, మండల ఉపాధ్యక్షులుగా విశాల్ ఎన్నికయ్యారు.గండీడు మండల అధ్యక్షుడుగా జి. మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గా డి. సంజీవరెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు జయసూర్య, అన్నపూర్ణ, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి స్ఫూర్తితో మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్, రామచందర్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, విశాల్, శ్రీనివాసులు, మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రి,స్కాలర్షిప్ బకాయిలు "వెంటనే విడుదల చేయాలి"

**వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):**



తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడం లో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీల్లో రోజురోజుకు విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నయాని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ తనవద్దే ఉంచుకున్న సిఎం రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేయకుండా విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం శివనగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయం తమ్మెర భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలో సమస్యలు నిలయంగా మారాయని గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి, నిర్వీర్యానికి గురైందని తెలంగాణలో మే 21న యూనివర్సిటీ వీసీల పదవి కాలం పూర్తయితే 15 రోజుల్లో సెర్చ్ కమిటీ సమావేశాల ద్వారా వీసీల నియామకం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా వీసీల నియామకం చేపట్టకపోవడం అంటే ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లడమేనని సీఎం రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్న ఎందుకు విద్యాశాఖలో ఇంత నిర్లక్ష్యం జరుగుతుందని ఒక్కో యూనివర్సిటీ వీసీ కోసం దరఖాస్తు చేసుకున్నారని అందులో ఒక్కరిని వీసీగా సెర్చ్ కమిటీ సమావేశం ద్వారా నియామకం చేయడానికి ఎందుకింత నిర్లక్ష్యమని,తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలను గత ప్రభుత్వంలో చాలా నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ విషయంలో, కొత్త రెగ్యులర్ కోర్సుల విషయంలో, ఖాళీగా ఉన్న పోస్టుల మంజూరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ పై సమీక్ష చేసి విద్యారంగంలోని అన్ని విభాగాల్లో అన్ని విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేద విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని పలు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నాయని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వీసీల నియామకాలను త్వరగా నియమించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి దిడ్డి పార్థసారధి ల్యాదల్ల శరత్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు అంజి, జిల్లా నాయకులు శివ కుమార్, అభిరామ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వివిధ కారణాలతో ఇటీవల మరణించిన వారి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**మన సాక్షి గొంతుక
లింగాల గణపురం న్యూస్
సెప్టెంబర్ 23**



లింగాల ఘనపూర్ మండలం, చీటూరు గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మ, యం.డి. హస్నామద్, గడ్డం రాములు గార్లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పరామర్శించారు. అలాగే నెల్లుట్ల గ్రామానికి చెందిన బండి రాములమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుందారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జి రొడ్డును మరియు నెల్లుట్ల గ్రామంలోని స్మశాన వాటికకు వెళ్లే దారిలో గల బ్రిడ్జిని జనగామ జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ పింకేష్ గారితో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే గారు వెంటనే వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జ్ లకు మరమ్మత్తులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిషేధించిన గుట్కా,అంబర్ అమ్మకాలపై "టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు"

-జనగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన

-8,36,920/-రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను, స్వాధీన పరుచుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధించిన సందర్భంగా, సీ.పి అధేశాలతో, వరంగల్ కమిషనరేట్ ప్రాంతములో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై



టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కమిషనరేట్ అంతటా నిఘా ఉంచి, జనగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన 8,36,920/- రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను తన ఇంట్లో దంప్ చేసి స్థానిక ధుకాణాలకు విక్రయించేందుకు కారులో తీసుకువెళ్తున్నటుగా ఒప్పుకొన్న నింధితుడిని స్థానిక జనగాం పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించడం జరిగింది .నింధితుని వివరాలు"గమన రామ్ తండ్రి వాసన రాంజీ, వయస్సుబీ 29 సంవత్సరాలు, %హెఎ%: వ్యాపారం, %తీ/శీ% వాసదైనది, తిలోడా, తిలోరా, జలోర్ జిల్లా, రాజస్థాన్."%కేసు సొత్తు మొత్తము విలువ రూపాయలు 8,36,920/-నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీధర్, సబ్-ఇన్స్పెక్టర్ వి దిలీప్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సి.పి అభినందించారు.

# గురుకులాలకు ప్రభుత్వ స్థలం గుర్తించి

## “సొంత భవనాలు నిర్మించాలి”



-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కి వినతి సమర్పించిన

-ఎబిఎస్ఎఫ్ స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, జిల్లా మాజీ అధ్యక్షుడు శనగరపు రాజేంద్రప్రసాద్

**వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):**

ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా పరిధిలోని ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు మంచినీటి సౌకర్యం మరుగు దొడ్లు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ.. విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు ప్రతీ నెలకు ఒక్కొక్క గురుకుల పాఠశాల కు అద్దె భవనానికి ప్రభుత్వం లక్షకు పైచిలుకు అద్దె చెల్లించినప్పటికీ విద్యార్థులకు సరైన వసతులు కేటాయించలేక పోతున్నారని అన్నారు. కావున వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను కోరగా ఇట్టి విషయంపై వెంటనే స్పందించి వరంగల్ జిల్లా పరిధిలోని నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట, ప్రాంతాలలో ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలంలో గురుకుల పాఠశాల కళాశాల లకు సొంత సొంత భవనాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని అన్నారు. గురుకులాల పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గారికి ఎబిఎస్ఎఫ్ , స్వేరోస్ ఇంటర్నేషనల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో శనిగరాపు సాజన్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ బీసీ సంఘం నూతన

## సభ్యుడిగా పెండ్యాల గౌతం

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 23. (చెన్నూర్)**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ జాతీయ బీసీ సంఘం ప్రెసిడెంట్ సకినాల శంకర్. ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు. గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి రాజయ్య. కోశాధికారి కడలి శ్రీనివాస్ రావు. వైస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్పూర్ నర్సోజి. నాయకుల సమక్షంలో పలుగురిని మందమర్రి మార్కెట్లో నూతన సభ్యులుగా బీసీ సంఘం లోకి ఆహ్వానించడం జరిగింది. పెండ్యాల గౌతమ్ చారి. వడాల సత్తయ్య. కోలా రాజిరెడ్డి సభ్యలను సంఘంలోకి కండువా కప్పి ఆహ్వానించి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

# మందమర్రి మున్సిపాలిటీ చట్టబద్ధతపై సవాలు

-గ్రామ పంచాయతీగా పునరుద్ధరణకు పిటీషన్ దాఖలు




**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 23. (చెన్నూర్)**

మందమర్రి మున్సిపాలిటీకి చట్టబద్ధత లేదని పేర్కొంటూ,రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయడాన్ని సవాల్ చేస్తూ,మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ హై కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్ కస్తూరి శ్రీనాథ్ చారితో పాటు 13 మంది సభ్యులు,అడ్వకేట్ జెల్ల శ్రీకాంత్ ద్వారా సమర్పించబడింది.సీనియర్ అడ్వకేట్ రవీందర్ రెడ్డి ఈ కేసులో వాదనలు వినిపించారు. విచారణ స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ రాధే, జస్టిస్ జె. శ్రీనివాస్ రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి రెండు వారాల గడువు కేటాయించింది.

# ఇందిరా మహిళా శక్తి సహకారంతో పౌల్ట్రీ మరియు

## ఐస్ క్రీమ్ “యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే”

గ్రామైక్య సంఘాల మహిళలను అభినందించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు





వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):

పర్వతగిరి మండల కేంద్రములో ఇందిరా మహిళ శక్తి సహకారంతో నవజ్యోతి గ్రామైక్య సంఘం వారు లబ్ధిపొందిన పౌల్ట్రీ మదర్ యూనిట్లను నేడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఇందిరా మహిళాశక్తి సహకారంతో లబ్ధిపొందిన వెంకటేశ్వర ఐస్ క్రీమ్ ఎంటర్ప్రైజెస్ యూనిట్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. తదనంతరం ఇందిరా మహిళా శక్తి మరియు ఐవోబి బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మనోవి ఫార్మసీ ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నూతన రిబ్బన్ కట్ చేసి ఆటోలో ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రయాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిడి రమాదేవి, డీపీఎం సరిత, భవాని, దయాకర్ అధికారులు, మరియు మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల హక్కులకై ఛలో కలెక్టరేట్

-ధర్నా మరియు ర్యాలీ కార్యక్రమం విజయవంతం ముఖ్యఅతిథిగా

-తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు



వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):

తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్ ) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద ధర్నా మరియు వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ శారద దేవి ని కలసి కార్మికులకు జరుగుతున్న ఇబ్బందుల పట్ల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్యేశించి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరించి వేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపినీలకు అప్పగించడం సరేంది కాదని తెలియజేస్తూ.. అదేవిధంగా వరంగల్ మహానగరంలో దాదాపుగా 20 లేబర్ అడ్డలు ఉన్నాయి. అక్కడికి వివిధ గ్రామాల నుండి వివిధ డివిజన్లో నుండి వేలాదిమంది కార్మికులు రోజువారి పని కోసం వచ్చి పోతుంటారు. ఆ లేబర్ అడ్డాల దగ్గర కనీస సౌకర్యాలు లేక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళ కార్మికులకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల భద్రత సదుపాయాలను గుర్తించి తగు న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్ ను కోరిన కార్మిక సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి

## శ్యాంసుందర్ కు వినతిపత్రం

**మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 23**



అందజేసిన గ్రామ యువకులు

మహమ్మదాబాద్: నంచర్ల గ్రామంలోనిరుద్యోగ యువత చదువుకోవడానికి గ్రంథాలయం పున ప్రారంభించాలని ఎంతోమంది యువతకు ఉపయోగపడతాయని గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ కుసోమవారం వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంపిటీషన్ ఎగ్జామ్స్కు ప్రిపేర్ అయ్యేందుకు గ్రామంలో వందలాదియువకుల గ్రంథాలయంలో వివిధ కమిటీ టు ఎగ్జామ్స్ సంబంధించిన బుక్స్ అందుబాటులో ఉన్నట్లయితే వాటి ఎంతో మేలు చేకూరుతుందని గ్రామంలో గతంలో గ్రంథాలయం ఉండేదని దాన్ని మళ్లీ పున ప్రారంభం చేయాలనికోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ గ్రంథాల ఏర్పాటుకుతమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుధీర్, సాయి,ప్రవీణ్, సందీప్ చారి, కృష్ణ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# నూతన టిపిసిసి అధ్యక్షుడి కి

## శుభాకాంక్షలతో "ఘనంగా సన్మానం"




**-గాంధీభవన్లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన**

**-ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బస్వరాజు పెద్ద కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్**

**వరంగల్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):**

హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నూతన అధ్యక్షుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్సి జీ, ని కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బస్వరాజు పెద్ద కుమార్ నూతన పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన 25వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీష -శ్రీమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరివి పరమేష్, ఎండి మస్తాన్, జన్ను శ్యామ్, బండారి సదానందం, బిల్ల రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా నేతలకు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

## వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పోరెడ్డి మల్లారెడ్డి

**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 23**



లింగాల గణపురం మండల కేంద్రంలోని కుందారం గ్రామానికి చెందిన కొత్తపెల్లి నర్సింహులు గారి మనవరాలు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న లింగాల గణపురం స్థానిక కాంటెస్ట్ జెడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి గంగసాని రంజిత్ రెడ్డి ,జిల్లా నాయకులు బిట్ల బాబు లింగాల గణపురం మాజీ సర్పంచ్ సాదం విజయ మనోహర్ భీమరాజు సజ్జన యాదగిరి తదితరుల పాల్గొన్నారు

## సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొట్ల చిన్న శ్రీనివాస్ గారికి ఎమ్మేస్పీ ఎమ్మార్పీఎస్ వీహెచ్పియస్ ఎంఎస్ఎఫ్ ఘన నివాళులు అర్పించి కుటుంబాని ఓదార్చి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది

మన సాక్షి గొంతుక జనగాం న్యూస్ సెప్టెంబర్ 23

సిపిఐ రాష్ట్ర నాయకులు బొట్ల శ్రీనివాస్ చిన్న గారి ఆత్మ శాంతి చేకూరాలని ఘన నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మేస్పీ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు మల్లేష్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైసరాజశేఖర్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ ఎం.ఎస్.పి సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ గువ్వల రవి మాదిగ నల్ల లజర్ మాదిగ మచ్చ అబ్బయ్య మాదిగ దర్శనాల రవి మాదిగ వీహెచ్పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం సోమరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కంతి రాము మాదిగ అంతగళ్ళ మధు మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి తేజ మాదిగ బొట్ల వంశీ మాదిగ,ఉదయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం కోసమే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు

**నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కుమార్**



**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

గత కొన్ని రోజులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో వారి పెత్తనం కోసం పని కట్టుకొని అపర భగీరథుడు, ప్రజా సేవకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు .ఇది ముమ్మాటికి అవాస్తవం ప్రతాప్ రెడ్డి జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం, అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డి కి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారు, ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు, వీరి యొక్క స్వార్థ రాజకీయాలు ఎక్కువ రోజులు నిలువని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు .మరియు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల, జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డి ని విమర్శించడం పనికిమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

# బొట్ల చిన్నశ్రీనివాస్ ఆకస్మిక మరణం చెందడం దిగ్భ్రాంతికరం

**జనగామ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా సి.పి.యం.పార్టీ నాయకులు బోట్ల చిన్నశ్రీనివాస్ గారు ఆకస్మిక మరణం చెందడం దిగ్భ్రాంతికరం అని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.వారుకమ్యునిస్ట్ పార్టీ నాయకులుగా ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాననిలబడ్డారు.వారి హక్కుల కోసం నిరంతరం పరితపించారు.వారిఆకస్మిక మరణం మన జనగామ ప్రాంత పేద ప్రజలకు తీరని నష్టం.బోట్ల చిన్నశ్రీనివాస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాడ సంతాపంతెలియచేశారు.సోమవారం ఎమ్మెల్యే పల్లా హైదరాబాదులో వారి నివాసంలో హౌస్ అరెస్ట్ వలన వ్యక్తిగతంగా వారిని కలవలేకపోతున్నానన్నారు.భారత రాష్ట్ర సమితి జనగామ జిల్లా కమిటి బోట్ల చిన్న శ్రీనివాస్గారి మరణం పట్ల సంతాపం తెలియచేస్తున్నాం.వారి ఆత్మకు శాంతిచేకూరాలని కోరుతున్నాం అని ఒక ప్రకటనలో తెలిపారు.

# తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/హనుమకొండ (తెలంగాణ):**



పరమ పవిత్రమైన వెంకటేశ్వర స్వామి దేవాలయంపై శ్రద్ధ పెట్టాల్సింది పోయి అధికార దుర్వినియోగంతో టీటీడీని వ్యాపార సంస్థగా మార్చుకోవడంపై జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాది మాదాసు మొగిలయ్య విచారం వ్యక్తం చేశారు.తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో గొడ్డుమాంసం కొవ్వు, పంది కొవ్వు, చేపనూనె,సోయా సన్నవర్ లాంటి ఇతర నూనెలు ఉపయోగించినట్లు సంబంధిత ఎన్ ఏడిబి సిఎఎల్ ఎఫ్ ల్యాబ్ నివేదికలో పేర్కొన్న దరిమిలా ధర్మాన్ని పాటించే ప్రతి వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కోట్ల మంది భక్తులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత టీటీడీ బోర్డు బాధ్యత వహిస్తూ నాటి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డి,ఇతర పాలక వర్గంపై విచారణ జరిపి తప్పు ఎవరు చేశారో బయటకు తీయాలని, స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే అధికారులు బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడడం లేదో పూర్తిస్థాయి విచారణ చేయాలని మొగిలయ్య విజ్ఞప్తి చేశారు. దేవాలయాల మేనేజ్మెంట్ల విషయంలో సమూల మార్పులు తీసుకువచ్చి భక్తులే గుడుల నిర్వహణను చూసుకునే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.టీటీడీలో ఉద్యోగులు, అధికారులు కూడా మహా అపరాధం చేశారని అన్నారు. ఇలాంటి వారిని ఏ స్థాయిలో ఉన్న క్షమించకూడదని అన్నారు.

## నేలకొరిగిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్

## పలు రాజకీయ పార్టీ నాయకుల సంతాపం

**అశేష జనావళి మధ్యన కామ్రేడ్ శ్రీనివాస్ అంతిమయాత్ర**



**మన సాక్షి గొంతుక జనగాంన్యూస్ సెప్టెంబర్ 23**

జనగామ: సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కార్మిక ఉద్యమ నేత మున్సిపల్ సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ కామ్రే డ్ బొట్ల శ్రీనివాస్ ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించాడు. మరణించిన శీనన్నకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అధ్యక్షతన సంతాప సభ జరగగ ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గొల్లపల్లి నాగయ్య సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు లక్ష్మణ్ ప్రముఖ విద్యావేత్త %ని ఎ% జాన్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ టిఆర్ఎస్ నాయకులు ఊడుగుల కిష్టయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వి రమ సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిలు మాట్లాడారు ఈ సందర్భంగా ఈ సభలో ఈ సందర్భంగా ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ బొట్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ దశ నుండి బా బక్షా ఉద్యమ ప్రస్థానం ప్రారంభమై డివైఎఫ్ఐ జనగామ డివిజన్ అధ్యక్షుడిగా సిపిఎం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యునిగా జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శిగా అధ్యక్షుడిగా మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ గా జనగామ ప్రజలకు ప్రజా ఉద్యమాలకు ప్రజలకు ఎనలేని సేవలు అందించి నీటిగా నిజాయితీగా నిబద్ధతతో ఉద్యమానికి అంకితమై పనిచేసిన గొప్ప కార్మిక నాయకుడు శ్రీనివాస్ అన్నారు. అనేక రాజకీయ ఒడిదుడుకులు వచ్చిన రాజకీయ అవకాశవాదాలు ఉన్నప్పటికీని పార్టీ నిబద్ధతకు కట్టుబడి పార్టీలో జరిగిన అనేక విచిన్నాళ్లకు నిలబడి ఎర్రజెండాను సిపిఎం ను కడవరకు మోసిన ప్రజా నాయకుడు శ్రీనువాస్ అన్నారు. జనగామ జిల్లాలో జరిగిన ఎస్ రెడ్డి నగర్ పోరాటం మరియు జిల్లాలో జరుగుతున్న భూ పోరాటాలలో ముఖ్యమైన పాత్ర పోషించి ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్న గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. సాగునీరు తాగునీరు విద్య వైద్యం జనగామ పట్టణ అభివృద్ధి కోసం జరిగిన ఉద్యమాలలో ముఖ్యమైన పాత్ర పోషించాడన్నారు. మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించడంలో కీలక భూమిక పోషించి కార్మికులకు అండగా నిలబడ్డ గొప్ప మహనీయుడు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్ వాసుదేవ రెడ్డి ఎంవి రమణ జై వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రాజు,ఈ అహల్య, ఆర్ సోమయ్య,ఎస్ రమేష్ సాంబరాజు యాదగిరి,బి శేఖర్,బి గోపి,జె ప్రకాష్,ఎస్ విజేందర్ పి ఉపేందర్,షాబాణ, వెంకటేష్,యాకయ్య, సోమన్న,రమేష్,నరేందర్,అఝారోద్దీన్,నాయకులు మహేందర్,సారయ్య,కర్ణాకర్,నర్సింహులుప్, దేవాదానం జి రాజు జి మల్లారెడ్డి కె పుల్లయ్య లింగము, కల్యాణి,లలిత రజిత శ్రవణ్, ఎం ఎల్లయ్య శ్రీరాములు రాజారాం కృష్ణమూర్తి రాజు ప్రశాంత్ మల్లేష్ రాజ్ వెంకటేష్ ప్రజా సంఘాల నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు